## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, ఫిబ్రవరి 2: యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్‌లోని గోకుల్ ఫంక్షన్‌హాల్‌లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్‌రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అఫ్జల్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

## ఓల్డ్ ఎంఐజీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 2 : ఓల్డ్ ఎంఐజీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆమె ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలిసి ఓల్డ్ ఎంఐజీలోని సమస్యలు వివరించి వినతిపత్రం అందజేశారు. ఓల్డ్ ఎంఐజీలో రూ.1.75 కోట్లతో మంజూరైన సీసీ రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. కల్వర్టు మరమ్మతులకు రూ. 25 లక్షలు కేటాయించడంతో పాటు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.


ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

## శిఖం భూములు పూడ్చితే చర్యలు

హత్నూర, ఫిబ్రవరి 2 : శిఖం భూములు మట్టితో పూడ్చితే చర్యలు తప్పవని నీటిపారుదలశాఖ డీఈ రవి కుమార్ అన్నారు. శుక్రవారం హత్నూర మండలం శేర్కాన్‌పల్లి శివారులోని పాతచెరువు శిఖం భూమిలో ఓవ్యక్తి మట్టితో పూడ్చుతున్న విషయం తెలుసుకున్న నీటిపారుదలశాఖ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిఖం భూములు, బఫర్‌జోన్ పరిధిలోని భూముల్లో నిర్మాణాలు చేపట్టినా, కబ్జాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెరువులు, కుంటల్లో నుంచి అక్రమంగా మట్టిని తరలించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈఈ భూపుత్ర, ఇంటలిజెన్స్ అధికారి నర్సింహగౌడ్, సిబ్బంది ఉన్నారు.

## మల్లికార్జుననగర్‌లో 'బస్తీదర్శన్'

రామచంద్రాపురం, ఫిబ్రవరి 2 : ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే బస్తీదర్శన్‌ను నిర్వహిస్తున్నామని ఆర్సీపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌కాలనీలో అధికారులతో కలిసి బస్తీదర్శన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలనీలోని పార్కులో జరుగుతున్న సుందరీకరణ పనులను ఆమె పరిశీలించారు. కరెంట్ సమస్యలను విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కాలనీ అధ్యక్షుడు రఘురాంరెడ్డి, విఠల్, లక్ష్మారెడ్డి, అరుణ్‌సింగ్, సత్యనారాయణ, శాంతారాం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


కాలనీలోని పార్కును సందర్శిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్







# చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- నారాయణఖేడ్ మున్సిపల్‌లో బలనిరూపణ
- మద్దతు తెలిపిన 11మంది కౌన్సిలర్లు
- జిన్నారంలో అవిశ్వాసానికి వినతి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 2 : నారాయణఖేడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనాబేగం నజీబ్, వైస్‌చైర్మన్ ఆహీర్ పరశురామ్‌లపై శుక్రవారం ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 15మంది కౌన్సిలర్లు ఉండగా ముగ్గురు ఎక్స్‌అఫీషియో సభ్యులు ఉన్నారు. కాగా బలనిరూపణ కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన 11మంది కౌన్సిలర్లు, ఇద్దరు ఎక్స్‌అఫీషియో సభ్యులతో మొత్తం 13మంది అవిశ్వాసానికి మద్దతు ప్రకటించారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన స్థానిక ఆర్డీవో వెంకటేశ్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ఎక్స్‌అఫీషియో సభ్యులుగా స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరయ్యారు. డీఎస్పీ వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలుపుతున్న సభ్యులు

**జిన్నారం ఎంపీపీపై అవిశ్వాసానికి ఎంపీటీసీల వినతి**

జిన్నారం, ఫిబ్రవరి 2 : జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్‌పై అవిశ్వాసం ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు అధికారులను కోరారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు వెంకటేశంగౌడ్, గంగు రమేశ్, ఆకుల భార్గవ్, స్వాతిప్రభాకర్‌రెడ్డి, సంతోషామహేశ్ సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఆర్డీవో రవీందర్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. జిన్నారం మండలంలో మొత్తం ఎనిమిది ఎంపీటీసీలు ఉండగా బీఆర్‌ఎస్ నాలుగు, కాంగ్రెస్ ఎంపీటీసీలను గెలుపొందింది. ఎంపీపీ ఎన్నిక కోసం అధికారులు డ్రా పద్ధతి నిర్వహించగా, ఎంపీపీగా కాంగ్రెస్ నుంచి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీగా గంగురమేశ్ గెలుపొందారు. కో-ఆప్షన్ సభ్యుడిగా బీఆర్‌ఎస్ నుంచి ఇంతియాజ్ గెలుపొందారు. కాగా ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి వైస్ ఎంపీపీ గంగురమేశ్, ఖాజీపల్లి-మాదారం గ్రామాల ఎంపీటీసీ ఆకుల భార్గవ్ బీఆర్‌ఎస్‌లో చేరగా, బీఆర్‌ఎస్ నుంచి గెలుపొందిన జిన్నారం ఎంపీటీసీ-1 లావణ్యానరేశ్ కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌కు ఐదు మంది, కాంగ్రెస్‌కు ముగ్గు రు ఎంపీటీసీలు ఉన్నారు. ఎంపీటీసీల పదవీకాలం జూలై 6వ తేదీతో ముగియనున్నది.

# బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- సకాలంలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలి
- విజిలెన్స్ కమిటీ సభ్యులదే క్రియాశీలక పాత్ర : కలెక్టర్ క్రాంతి
- చట్టాల ఉల్లంఘనలు, నేరాలు మా దృష్టికి తేవాలి: ఎస్పీ

సంగారెడ్డి, ఫిబ్రవరి 2: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని, సకాలంలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తును వేగంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం బాధ్యతగా పని చేయాలని కోరారు. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంలో ముందుకెళ్లాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందేవిధంగా చూడాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని, ఎస్సీ, ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్నచోట ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లలను చదివించేలా ఆ దిశగా కృషి చేయాలని కమిటీ సభ్యులను కోరారు.


విజిలెన్స్ మానిటరింగ్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి

**చట్టాల ఉల్లంఘనలు, నేరాలు దృష్టికి తేవాలి – ఎస్పీ చెన్నూరి రూపేశ్**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనల్లో పోలీస్‌శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తిన్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ తెలిపారు. పెండింగ్ కేసులపై ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తున్నామని, ఆయా నిబంధనలు, చట్టాల ఉల్లంఘనలు, నేరాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులకు సూచించారు. ప్రతినెల డివిజన్ స్థాయిలో నిర్వహించే నేర సమీక్షా సమావేశంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు పిలుస్తున్నామని ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ డీడీ అఖిలేశ్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ నరసింహులు, ఇమ్మయ్య, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, రామకృష్ణ, ఎన్జీవో వెంకటేశం పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని అధికారులు
- యథేచ్ఛగా కొనసాగుతున్న నిర్మాణాలు

హత్నూర, ఫిబ్రవరి 2 : ప్రభుత్వం నిరుపేదల జీవనోపాధికి కేటాయించిన అసైన్డ్‌భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసైన్డ్ భూములు అమ్మినా, కొనుగోలుచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఓవైపు అధికారులు హెచ్చరిస్తున్నా.. ఆచరణలో సాధ్యం కావడం లేదు. తక్కువ ధరకు వస్తుందన్న దురాశతో కొందరు ఎలాంటి పత్రాలు లేకున్నా అసైన్డ్ భూమిని కొనుగోలుచేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. హత్నూర మండలం ఎల్లమ్మగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 509/35లో ప్రభుత్వం గతకొన్నేండ్ల కింద గ్రామానికి చెందిన ఓ కుటుంబానికి ఉపాధి కోసం కొంత అసైన్డ్‌భూమిని కేటాయించింది. అప్పటి నుంచి భూమి స్వాధీనంలో ఉన్న వారు ఇటీవల భూముల ధరలు అమాంతం పెరగడంతో ఆ భూమిని ప్లాట్లుగా చేసి గుంటల చొప్పున విక్రయిస్తున్నారు. కొనుగోలు చేసిన వ్యక్తులు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇండ్లనిర్మాణాలు, ప్రహరీ నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ఓవ్యక్తి ప్రభుత్వ అసైన్డ్ భూమిని కొంత కొనుగోలుచేసి కబ్జాలోకి వెళ్లడానికి చూస్తే భూమి అమ్మిన వ్యక్తులు అడ్డుతగలడంతో ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అసైన్డ్ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు.


ఎల్లమ్మగూడ శివారులో అసైన్డ్ భూమిలో చేపడుతున్న నిర్మాణాలు

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..**

అసైన్డ్‌భూమి అక్రమంగా అమ్మకాలు చేపడుతున్న విషయమై హత్నూర తహసీల్దార్ సంధ్యను వివరణకోరగా, తమదృష్టికి వచ్చిందని వెంటనే ఆర్‌ఐ శ్రీనివాస్‌ను అట్టిభూమి దగ్గరకు వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ జరపమన్నట్లు తెలిపారు. అసైన్డ్ భూమిని అమ్మినట్లు విచారణలో తేలితే సంబంధిత భూయజమానికి నోటీసులు జారీచేసి చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలను తొలగించనున్నట్లు తెలిపారు.

## అల్గోల్ మైనార్టీ గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

జహీరాబాద్, ఫిబ్రవరి 2 : మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్లు నరేంద్రబాబు, సర్ఫరాజ్ తెలిపారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని అల్గోల్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 8,9,10 తరగతి విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్ష లు నిర్వహించామన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ వ్యాయామం, యోగ, ధ్యానం, మెడిటేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాళ్లు కేఎస్. జమీల్, రాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జిన్నారం, ఫిబ్రవరి 2 : పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో రాములు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మాదారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. పదో తరగతి పరీక్షలకు కేవలం 45 రోజులు మాత్రమే ఉందని, సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలపై దృష్టిసారించాలన్నారు.


పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రాములు

## ప్రభుత్వ భూములు స్వాధీనం

మునిపల్లి, ఫిబ్రవరి 2 : మంత్రి ఆదేశాలతో మునిపల్లి మండల రెవెన్యూ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. శుక్రవారం మండలంలోని కంకోల్ గ్రామశివారులోని వక్సన్ యూనివర్సిటీలోగల సర్వే నెంబర్లు 234లో 5 ఎకరాలు, 236లో 3.20 గుంటల భూమిని ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెన్మోలి తెలిపారు. ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్‌ఐ రవీందర్‌రావు సిబ్బంది ఉన్నారు.

## విషమంగానే సంతోష్ ఆరోగ్య పరిస్థితి

సంగారెడ్డి ఫిబ్రవరి 2(నమస్తే తెలంగాణ) : పోలీసులు ఫోన్‌లాక్కున్నారని పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్న సంతోష్ (45) ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉంది. గురువారం సంగారెడ్డికి చెందిన సంతోష్ సంగారెడ్డి చౌరస్తాలో పోలీసులు తన ఫోన్‌లాక్కుని బెదిరించారంటూ పెట్రోలు పోసుకుని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ ఆరోగ్యపరిస్థితి విషమంగా మారడంతో వైద్య అధికారులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియాకు తరలించారు. 50శాతం పైగా గాయపడిన సంతోష్‌కు వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఆరోగ్యపరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తుంది.

### ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

అందోల్, ఫిబ్రవరి 2: జోగిపేటలోని నెహ్రూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వేస్టేజీని తిరిగి ఉపయోగించే విధానం, ఈ-వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించామన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నేటి సమాజ పరిస్థితులపై అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అడవిరాజు, టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్లు అనసూర్య, దేవి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ గోపాల్ ఉన్నారు.

### ఆరోగ్య కేంద్రం తనిఖీ

రాయికోడ్, ఫిబ్రవరి 2: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైద్య కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ డిప్యూటీ డీఎండీవో డాక్టర్ శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రాయికోడ్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట సీహెచ్‌వోలు రవికుమార్, సురేంద్ర, నాగసంగప్ప ఉన్నారు.

### ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ఝరాసంగం, ఫిబ్రవరి 2 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, జహీరాబాద్ శాసన సభ ఇన్‌చార్జి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఝరాసంగం మండల కేంద్రంలోని మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ సహకారంతో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ గిరిజాషెట్కార్, రాకేశ్‌షెట్కార్, ఎంపీపీ దేవాదాస్, నేతలు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

జహీరాబాద్, ఫిబ్రవరి 2: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఈ నెల 16న సమ్మె చేస్తున్నామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ తెలిపారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని బుచినెల్లి శివారులో ఉన్న పరిశ్రమల్లో సమ్మె నోటీలు ఇచ్చారు. కార్మిక చట్టాలు రద్దు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, సతీశ్, నాగరాజు, బాల్‌రాజు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

**బొల్లారంలో..**

బొల్లారం, జనవరి 2 : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని బీఆర్‌ఎస్కేవీ రాష్ట్రనాయకుడు వరప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ భారత్ బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు గోవింద్ రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు నాగిరెడ్డి, రామ్‌చంద్రారెడ్డి, జంగిరెడ్డి, శ్రీను, సురేశ్, రాకేశ్, కృష్ణ, పరిశ్రమల కార్మిక నాయకులు లఖన్, సతీశ్, మున్సిపల్ కార్మికులు, నేతలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

అమీన్‌పూర్, ఫిబ్రవరి 2: పటేల్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై పంచాయితీ ప్రత్యేక అధికారి, మండల పంచాయితీ అధికారి రాజ్‌కుమార్‌గౌడ్ కొరడా ఝులిపించారు. అక్రమ వెంచర్లను కూల్చివేశారు. ఈ సందర్భంగా పది అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలకు పాల్పడితే, కబ్జాచేసినా ఉపేక్షించేదిలేదని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.


పటేల్‌గూడలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

## 4న 'మన గుండె పదిలం' కార్యక్రమం

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 : నేటి సమాజంలో మానవుడి ఆహారపు అలవాట్లతో పాటు దేహం ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమైంది. అందుకోసం 4న హోప్ న్యూరో కార్డియాక్ దవాఖాన ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాత సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని దవాఖాన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ చెన్నూరి రూపేశ్ హాజరవుతారని వెల్లడించారు.

## కార్మికుల ధర్నా

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 : సంగారెడ్డి గ్రేడ్-1 మున్సిపాలిటీలో తమకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడంలేదని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రెండు నెలలు వేతనాలు ఇవ్వాలని, తొలిగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డి మాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ధర్నాలో మున్సిపల్ యూనియన్ నాయకలు రాజు, సువర్ణ, సంగీత, లక్ష్మి, మంజుల, జనార్దన్, నర్సింహులు, లక్ష్మమ్మ, నర్సమ్మ, వెంకటమ్మ, సుజాత, పుష్ప, రాజు, రాజేశ్, సురేశ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీని వినియోగించుకోవాలి

కోహీర్, ఫిబ్రవరి 2 : నిరుపేద కుటుంబాల జీవనోపాధి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధిహామీ పథకాన్ని కూలీలందరూ వినియోగించుకోవాలని ఈజీఎస్ ఏపీవో సునందరావు కోరారు. శుక్రవారం మండలంలోని కవేలిలో ఉపాధిహామీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఈజీఎస్ టీఏ పావని, ఎఫ్‌ఏ సంజీవ్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

అందోల్, ఫిబ్రవరి 2 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మృతుడి బంధువులు ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై దాడి చేశారు. ఈ ఘటన జోగిపేటలో శుక్రవారం చోటు చేసుకంది. జోగిపేటకు చెందిన సావిడి మధు (40), జోగిపేట టీవీఎస్ షోరూం వద్ద రోడ్డు దాటుతుండగా బొలేరో వాహనం వచ్చి బలంగా ఢీకొట్టింది. దీంతో అతడికి తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను చితకబాదుతుండగా, పోలీసులు వచ్చి డ్రైవర్‌ను స్టేషన్‌కు తరలించారు. మృతదేహాన్ని దవాఖానకు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుం బ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

చౌటకూర్, ఫిబ్రవరి 2: రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని బీకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముదిగంటి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివంపేట, వెంకటకిష్టాపూర్, చక్రియాల, లింగంపల్లి, వెండికోలు తదితర గ్రామాల్లో శుక్రవారం బీకేఎస్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు మద్ధతు ధర ప్రకటించినప్పటికీ, ధరను జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు చెల్లించడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూ చించారు. బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందారెడ్డి, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మం డలాధ్యక్షుడు తిమ్మారెడ్డి అ నంతరాంరెడ్డి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**A.S. No. 181 OF 2023**

BETWEEN:
B.Sulochana ...APPELLANT.
AND
Burremolla Dayanand (died)per L.Rs and others ...RESPONDENTS.

**NOTICE**

To,
01.B.Gopal (Respondent No.4), S/o late Lingamaiah, aged about 51 years, Occupation: Agriculture
02. B. Raju (Respondent No.5), S/o Sathaiah,aged about 53 years, Occupation: Agriculture
03. Smt. B. Premavathi (Respondent No.6), W/o. Late Sri B. Dayanand,aged about 55 years, Occupation: Household, Respondents No. 4,5,6 are all R/o.Patelgudem Village, Patancheru Mandal, Sangareddy District.
04. Smt. K. Varalaxmi (Respondent No.10), W/o. Sri Suresh,aged about 29 years, Occupation: Household, R/o.H.No.82/A II, Laxminagar, West Maredpally, Secunderabad.
05. Smt. B. Annapurna(Respondent No.11), W/o. Sri. Shekhar,Aged about 26 years, Occupation: Household, R/o. H.No.3-104/3, Goutam Nagar, Patancheru Town, Sangareddy District.
06. Smt. B. Manju (Respondent No.13), D/o. late Sri. Dayanand, Aged about 20 years, Occupation: Household, R/o.H.No.1-6-35/4, Narasimha Gutta, Road No.04, Chaitanyapuri, Hyderabad
07. Burremolla Kumar (Respondent No.27), S/o. Late Bala Lingam, aged about 67 years, Occupation: Agriculture
08. Burremolla Laxman (Respondent No.28), S/o. late Bala Lingam,aged about 63 years, Occupation: Agriculture.
09. Burremolla Prakash (Respondent No.29), S/o late Bala Lingam,aged about 55 years, Occupation: Agriculture
10. Burremolla Gopal (Respondent 31), S/o. late Bala Lingam,aged about 57 years, Occupation: Agriculture (Respondent Nos. 27 to 31 are R/o.Patelgudem Village, Patancheru Mandal, Sangareddy District.
11. Talari Kalamma (Respondent No.32), W/o. Chandraiah, aged about 54 years, Occupation: Household, R/o. Rudraram Village, Patancheru Mandal, Sangareddy District.
12. Taliuri Hanumantha Rao (Respondent No.36), S/o. T. SwamiNeedu,aged about 58 years, Occupation: Business, Partner of M/s.SreeGaja Laxmi Builders, R/o.H.No.1-140, Chanda Nagar, Hyderabad, 500050.
13. Smt. K.Yadamma (Respondent No.40), W/o. Kodakanchi Krishna,aged about 48 years, Occ: Housewife,R/o. Ameenpur Village and Mandal, Sangareddy District.
14. Smt. E. Andalu (Respondent No.41), W/o. Eerla Anjaneyulu alias Darshan, Aged about 46 years, Occ: Housewife, R/o. Beeramguda, Ameenpur Village and Mandal, Sangareddy District.
15. Smt. Shyamala (Respondent No.42), W/o. Sudarshan,aged about 40 years, Occ: Housewife,R/o.H.No. 11-1-93951, Seetharambagh, Mallepalli, Mehdipatnam, Hyderabad.
16. B.Narsimha @ R.Narsimha (Respondent No.43), S/o. B. Kumar, aged about 36 years, Occupation: Private Employee, R/o. H.No.5-34, Patelguda Village, Ameenpur Mandal, Sangareddy District.
17. B. Bhaskar @ R. Bhaskar (Respondent No.44), S/o. B. Kumar,aged about 29 years, Occupation: Private Employee, R/o. H.No.5-34, Patelguda Village, Ameenpur Mandal, Sangareddy District.
18. B.Venkatesh @ R.Venkatesh (Respondent No.45), S/o. B. Laxman, aged about 25 years, Occupation: Private Employee, R/o.H.No.4-92, Patelguda Village, Ameenpur Mandal, Sangareddy District.
19. B. Srikanth @ R. Srikanth, (Respondent No. 46) S/o. Gopal, aged about 26 years, Occ: Employee, R/o.H.No.4-94/1, Patelguda Village, Ameenpur Mandal, Sangareddy District.
20. G. Bhaskar @ M. Bhaskar (Respondent No.48), S/o. Krishna,aged about 30 years, Occ: Advocate,R/o. H.No.5-27, Patelguda Village, Ameenpur Mandal, Sangareddy District.
21. M/s. R.C.Puram BHEL Employees Mutually Aided Co-operative House Building Society(Respondent No.50), represented by its President, having its office at HIG, BHEL, Ramachandrapuram,Sangareddy District

WHEREAS the above named Appellant filed an appeal suit before the High Court for the State of Telangana at Hyderabad against the judgement and decree dated 13.04.2022 passed in O.S.No. 75 of 2007 on the file of the Hon'ble VII Additional District Judge, at Sangareddy. The Hon'ble High Court posted the case to 28.02.2024 for your appearance either in person or through a duly instructed counsel, failing which the case will he heard and decided in your absence.

**// BY THE ORDER OF THE COURT//**
**Sd/- L.VENKATESHWAR RAO,** Advocate,
Flat Nos. 513 & 514, Royal Pavilion, Ameerpet,
Hyderabad, Telangana, 500 016. Ph: +91-7382098366.